క్లుప్తంగా

ఆధార్‌కేంద్రం పునఃప్రారంభం


ఆధార్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఆధార్ కేంద్రాన్ని పునఃప్రారంభించినట్టు ఎంఈవో తాతబ్బాయిదొర తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం వద్ద ఆధార్ అప్‌డేట్, ఫోన్‌తో ఆధార్ లింకప్, చిన్నారులకు కొత్త ఆధారకార్డు జారీ తదితర సేవలు ప్రభుత్వం సూచించిన ధరకే అందుబాటులో ఉంటాయన్నారు. మండల వాసులు కేంద్రం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముమ్మరంగా పిచికారీ పనులు


పిచికారీ పనులను పర్యవేక్షిస్తున్న వైద్యాధికారి రమేష్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో మలేరియా పిచికారీ పనులు జరుగుతున్నాయి. మండల రెవెన్యూ, మండలపరిషత్ కార్యాలయాల్లో కిలగాడ వైద్యాధికారి ఎస్.రమేష్ ఆధ్వర్యంలో పనులు చేయించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు రెండో విడత పిచికారీ పనులను సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈనెల 3 నుంచి పిచికారీ పనులు ప్రారంభమయ్యాయని, ఆగష్టు 17 లోగా పూర్తిచేస్తామన్నారు.మండలంలోని 123 గ్రామాల్లో పిచికారీ పనులు చేస్తామన్నారు. హెల్త్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట


పూజల్లో పాల్గొన్న భక్తులు

హుకుంపేట: మండలంలోని గత్తుం పంచాయతీ ఎగ గత్తుం గ్రామంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రతిష్టించారు. టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10లక్షల వ్యయంతో రామాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. సంస్థ ప్రతినిధులు ధర్మప్రచరక్, పాంగి ప్రభాకర్‌రావు, దేవదాయ శాఖ మండల కనీ్వనర్ బర్లు కొండబాబు, కో-కన్వీనర్ రాజారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు శాకంబరి ఉత్సవం

సాక్షి,పాడేరు: స్థానిక సాయిబాబా మందిరం కాంప్లెక్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సంతోషిమాత, అలివేలు మంగ తల్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు వాసవి క్లబ్ ప్రతినిధి శ్రీనాధు శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్లను శాకంబరి అలంకరణలో దర్శనమిస్తారని, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొవాలని కోరారు.

19న లక్కొండలో జగనన్న సురక్ష

గంగవరం: లక్కొండ గ్రామ సచివాలయం పరిధిలో ఈనెల 19న జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైస్ ఎంపీపీ గంగాదేవి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేశారు. పంచాయతీ కార్యదర్శి కె.వి.రమణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించారు. వార్డ్ సభ్యుడు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు శనిత్రయోదశి పూజలు

సాక్షి, పాడేరు: శనిత్రయోదశి పురస్కరించుకుని శనివారం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని, ఆలయ ధర్మకర్త సింహాచలంనాయుడు తెలిపారు. తెల్లవారు నుంచి పూజలు జరుగుతాయని, భక్తులు తరలిరావాలని కోరారు.

మన్యం మధుర ఫలానికి గిరాకీ

- ప్రారంభమైన సీతాఫలం సీజన్
- సంతల్లో క్రేట్ రూ.600కు పైగా అమ్మకాలు
- ఆశాజనకంగా ధరలు.. ఆనందంలో గిరిజనులు


సీతాఫలాన్ని వారపు సంతకు మోసుకువస్తున్న గిరిజన మహిళ


డముకు వారపు సంతలో విక్రయానికి సిద్ధంగా ఉన్న సీతాఫలాలు

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం, డముకు సీతాఫలానికి బాగానే డిమాండ్ ఉంది. మైదాన ప్రాంతాల్లో దొరికే సీతాఫలం అధికంగా కాశీపట్నం, డముకు ప్రాంతాలను నుంచి సరఫరా అవుతున్నవే. మిగిలిన మండలాలతో పోలిస్తే అనంతగిరి మండలంలో సీతాఫలం సాగు అధికమే.. రుచి కూడా అలాగే ఉంటుంది. గిరిజనులు సీజన్ తగ్గ అటవీ ఫలసాయంపై దృష్టి సారిస్తారు. ప్రస్తుతం సీతాఫలం సీజన్ ప్రారంభం కావడంతో దిగుబడుల్లో నిమగ్నమయ్యారు.అనంతగిరి మండలంలోని-12 ఎకరాలు, అరకులోయలో-3 ఎకరాలు, డుంబ్రిగుడలో-16 ఎకరాల్లో సాగులో ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఇది కాకుండా గిరిజనులు సొంతంగా మొక్కలు కొనుగోలు చేసి, నాటుకున్నది లెక్కల్లో లేనట్టు తెలిసింది. వారపు సంతలో ఈ వారం నుంచి అమ్మకాలు ప్రారంభమైయ్యాయి. గత ఏడాది ప్రారంభంలో సీతాఫలం క్రేట్ ధర రూ.400 పైమాటే... ఈ ఏడాది క్రేట్ ధర రూ.600 వరకు పలుకుంది. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని పలువురు చెబుతున్నారు.

సంతల్లో విక్రయాలు

కాశీపట్నం వారపు సంతకు ఎస్.ఆర్.పురం పంచాయతీ నుంచి పెదకొనేల, డెంజంగివలస, బూడు మామిడివలస, బూడ్డెవలస, పెద్దూరు, డి.కోటపర్తి, గొడుగుమామిడివలస గ్రామాల నుంచి సీతాఫలం అధికంగా వస్తుంది.

డముకు వారపు సంతకు జెండగరువు, మద్దిగరువు, వాలసీ, నిమ్మలపాడు, చీమగెడ్డ, పోర్లబంధ, పుట్టపాడు, పెదబిడ్డ, గుమ్మ, ధనకోట గ్రామాల నుంచి సీతాఫలం అధికంగా వస్తుంది.

ఆయా గ్రామాల్లో గిరిజనులు అటవీ ఫలసాయమైన సీతాఫలంపై ఈ సీజన్‌లో ఆధారపడతారు. అనుకూల సమయంలోని వర్షాలు పడడంతో దిగుబడి బాగానే ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభంలోని క్రేట్ రూ.500 నుంచి రూ.600 లకు పైగా ధర పలుకుతుందని చెబుతున్నారు. రానున్న రోజుల్లో మరింత ధరలు పెరిగే అవకాశముందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలకు అండగా ప్రభుత్వం


లబ్ధిదారులతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, వెలుగు సిబ్బంది

అరకులోయ రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలో మాడగడ పంచాయతీ వంతుమురు గ్రామంలో గాంధీ డ్వాక్రా మహిళ సంఘం సభ్యులకు వెలుగు ప్రాజెక్టు ద్వారా మంజూరైన రూ.4.50లక్షలు స్త్రీనిధి నగదు అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి,డ్వాక్రా,రుణాలు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించి, కొత్త రుణాలు పొందాలన్నారు. మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా 138 మంది రైతులకు జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం తదితర రకాల మొక్కలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వెలుగు సీసీ పార్వతమ్మ, ఏపీవో సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గాసి, మండల కనీ్వనర్ సంపత్‌కుమార్, నాయకులు గోపాల్, అర్జున్, నర్సింగ్, అర్జున్, గాసి, పైడన్న, బేసు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం తదితరులు


తారురోడ్డు పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ రామకృష్ణ

హుకుంపేట: మండలంలోని మెరకచింత పంచాయతీ గసరపల్లి గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం సందర్శించారు. జిల్లా పరిషత్ నిధులతో రూ.3.9లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పార్టీ యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు నైని రజని, కిల్లో మీనా ,సర్పంచ్ పద్మకుమారి, నాయకులు వెంకట్, కిల్లో సాంబ తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు పనులు ప్రారంభం

జి.మాడుగుల: గడుతూరు పంచాయతీ బర్సింగి-పెద్దవూరుకు 2 కిలోమీటర్లు ఉపాధి హామీ పథకం మంజూరైన మట్టిరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కొర్రా పద్మ శుక్రవారం ప్రారంభించారు. పాలమామిడి పంచాయతీ బొడ్డగొంది నుంచి వల్లంగులు, చిట్టంపాడు వరకు 1.50 కిలోమీటర్లు తారు రోడ్డు, బొడ్డగొంది-పెదపాడు వరకు 1 కిలోమీటరు తారురోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ ప్రారంభించారు. ఆయా రోడ్ల నిర్మాణాలతో గిరిజన గ్రామాలకు రోడ్డు, రవాణా సదుపాయాలు అందుబాటులోనికి వస్తాయన్నారు. లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు, నాయకులు అంద్రయ్య, సూర్యప్రకాష్ నాయుడు,బాలయ్యపడాల్, వార్డు సభ్యుడు రాజారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జ్యోతి తదితరలు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శంగా, పార్టీలకతీతంగా అందజేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలో మాడగడ పంచాయతీ సచివాలయం-2లో పరిధిలోని పక్కనగూడ, వంతుమురు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 154 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సీఎం జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని స్థానికులు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు. జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలుపించుకుంటామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నడూ లేని విధంగా గిరిజన గ్రామాల్లో జగనన్న పాలనలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ల వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన అందుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వంతుమూరు గ్రామంలో పాఠశాలను సందర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి, ఏఎంపీ చైర్మన్ రాజారమేష్, మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నగేష్, ఎంఈవో భారతిరత్నం, నాయకులు సాంబ, నర్సింగ్, గాసి, అర్జున్, బాలరాజు, గోపాల్, లక్ష్మణ్, పైడన్న, వెంకటరావు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో సమస్యల వెల్లువ



మాట్లాడుతున్న రాజవొమ్మంగి, కూనవరం జెడ్పీటీసీ సభ్యులు జ్యోతి, విజయ

కూనవరం/రాజవొమ్మంగి: ఉభయ గోదావరి జిల్లాల సర్వసభ్య సమావేశం కాకినాడలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కూనవరం, రాజవొమ్మంగి మండలాల జెడ్పీటీసీ సభ్యులు గుజ్జా విజయ, ఒడుగుల జ్యోతి పలు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా కూనవరం మండలంలోని గతేడాది వరద ముంపు బాధితులందరికీ నష్టపరిహారం అందజేయాలని, గ్రామాల్లో రహదారుల సమస్య పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్‌కు వినతిపత్రాలు అందజేశారు. వీటిపై జెడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

చంద్రయాన్ ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు


ప్రయోగాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

మాకవరపాలెం: చంద్రయాన్-3 ప్రయోగాన్ని విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారంలో వీ క్షించారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం నింగికెగసిన చంద్రయాన్ ప్రయోగాన్ని వీక్షించేందుకు హెచ్‌ఎం రాము టీవీ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వారంతా ఎంతో ఉత్సాహంగా ప్రయోగాన్ని వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు.

రైతులకు నవధాన్యాల విత్తనాల పంపిణీ


రైతులకు కూరగాయలు,నవధాన్యాల కిట్‌లను అందజేస్తున్న సంస్థ ప్రతినిధి ప్రసాద్

జి.మాడుగుల: మండలంలో పెదలువ్వాసింగి, కోరాపల్లి పంచాయతీల్లో తడపాలెం, చుట్టుగుమ్మి, సంగులోయ గ్రామాల్లో రైతులకు ఏపీసీఎన్ఎఫ్ అధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు యూనిట్ ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సాగులో రైతులకు కూరగాయల విత్తనాల కిట్స్‌ను, నవధాన్యాల కిట్‌లను అందజేశారు. రసాయన ఎరువుల వలన కలిగా నష్టాలను వివరించారు. ఆవుపేడ, ఆవు మూత్రం, గణజీవం, ద్రవజీవం, బీజామృతం, కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఒకే భూమిలో 15 నుంచి 25 రకాలు బహుళ పంటలు వేసుకుంటే భూసారం మెరుగుపడుతుందన్నారు. దీంతో ఆదాయం చేకూరుతుందని చెప్పారు. రైతులు రాగుల పంటల పట్ల కూడా దృష్టి సారించాలన్నారు. పంటలను ఆర్‌బీకే కేంద్రాలు విక్రయించి, గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు.

ఖాతాదారులకు తప్పని ఇక్కట్లు


బ్యాంకు వద్ద కిటకిటలాడుతున్న ఖాతాదారులు

అరకులోయ రూరల్: మండల కేంద్రం భారతీయ స్టేట్ బ్యాంక్ నిత్యం ఖాతాదారుల రద్దీతో దర్శనమిస్తోంది. రోజూ స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ఖాతాదారులతో బ్యాంకు, పరిసరాలు కిటకిటలాడతున్నాయి. బ్యాంకు ద్వారా సకాలంలో పనులు జరగక ఇబ్బందులు పడుతున్నామని, రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోందని పలవురు ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు సెక్యూరిటీ గార్డులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ రాజుభాయ్ మాట్లాడుతూ తాను సెలవులో ఉన్నానని, ఇక్కపై ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకొంటమన్నారు. ప్రధానంగా అరకులోయలో శుక్రవారం సంతరోజు కాడంతో వివిధ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది ఖాతాదారులు రావడంతోనే ఇబ్బందులు పడాల్సి వస్తోందని, త్వరితగతిన సమస్య పరిష్కరిస్తామన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ బాలికల హాస్టల్‌లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు వినయ్‌కుమార్ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించడంతో వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. ఆయన మాట్లాడుతూ శుభ్రమైన దుస్తులు వేసుకోవాలని, గోళ్లను కత్తిరించుకోవాలన్నారు. నిల్వ ఆహారం తీసుకొద్దని, వేడిగా ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఆయన రింతాడ సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణులకు ఆరోగ్యంపై పలు సూచనలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, హెచ్‌ఎం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

సాగుపై రైతులకు అవగాహన


రైతులకు మొక్కజొన్న పంట సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో పాత్రుడు


రైతులకు సేంద్రియ కషాయం తయారీని వివరిస్తున్న సిబ్బంది

జి.మాడుగుల: గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ సాగు, చీడపీడల నిర్మూలన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై పలు ప్రాంతాల్లో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం జరిగింది. నుర్మతి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఏవో లకే పాత్రుడు ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, అనేక పథకాలు అమలుచేసి, ఆదుకుంటోందన్నారు. రైతుల నమోదు ప్రాథమిక సర్వే, మట్టి నమోనాల సేకరణ, నీటి నిల్వ సామర్థ్యంపై సులభ ప్రయోగాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. బీజామృతం, కషాయాల తయారీని వివరించారు. ఎంపీఈవో ప్రశాంత్‌కుమార్, వీఏఏలు సత్తిబాబు, వసంతకుమారి, ఏపీసీఎన్ఎఫ్ రామలింగం పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని మర్రిపాలెంలో జరిగిన కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ మండల కో-ఆర్డినేటర్ గంగరాజు మాట్లాడుతూ అజోలాను పొలంలో వేయడం వల్ల లాభాలు పొందవచ్చన్నారు. వివిధ కషాయాలు, జీవ రసాయనాల ఉపయోగాలను సంస్థ ప్రతినిధులు వివరించారు. పంచ గవ్య పదార్థం తయారీ విధానాన్ని సంస్థ ఐసీఆర్పీ కాసులమ్మ వివరించారు. రత్నరాజు, రామస్వామి, అప్పలరాజు, సతీష్, లోవలక్ష్మి, రైతులు వెంకటలక్ష్మి, సత్యనారాయణ, లోవమ్మ, రాంబాబు, లోవరాజు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఏవో ఉషారాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, పి.యర్రగొండ సర్పంచ్ పల్లాల రాజేశ్వరి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో మాట్లాడుతూ రైతులకు వరి విత్తనాలతో పాటు చిరుధాన్యాల విత్తనాలు పంపిణీ పూర్తయిందన్నారు.

ఆర్‌బీకేల్లో రాయితీపై ఎరువులు, పురుగుల మందులు సిద్ధంగా ఉంచామన్నారు. మండలంలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. పశువైద్యాధికారి వీరేంద్ర మాట్లాడుతు పశువులు, మేకలకు, గొర్రెలకు బీమా చేయాలని సూచించారు. అనంతరం రైతు సలహా మండలి సభ్యుల సలహాలు, సూచనలు స్వీకరించారు. నాయకులు కరణం కనకరాజు, రైతులు పాల్గొన్నారు.


వై.రామవరంలో మాట్లాడుతున్న ఏఓ ఉషారాణి

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కార


పర్రెడలో ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


జర్రెలలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కుడుంసారిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ అనూషదేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి

పెదబయలు: జిల్లా వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని పర్రెడ, గిన్నెలకోట గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 421 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. ఎంపీపీ బొండా వరహాలమ్మ, ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, తహసీల్దార్ కృష్ణారావు, సర్పంచ్‌లు రవిశంకర్, చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: సుజకోట, లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్‌లు రమేష్, త్రినాథ్ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: కుడుంసారి, యర్రబొమ్మలలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ అనూషదేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ పాత్రుడు, సర్పంచ్‌లు కాంతమ్మ, పండయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: జెర్రెల,మొండిగెడ్డ పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో 175 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ శివరత్నం, ఎంపీడీవో ఉమామహేష్, సర్పంచ్‌లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: నడింపాలెం,బంగారంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, ఏఎంపీ చైర్‌పర్సన్ రాజులమ్మ, ఎంపీడీవో లాలం సీతయ్య, తహశీల్దారు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: డి.రామవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ కె.బాపన్నదొర, సర్పంచ్ చెక్కా అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, సర్పంచ్ కొండా జాకబ్, ఎమ్మార్వో టి.శ్రీనివాసరావు, ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: స్థానిక సచివాలయంలో 500 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, తహసీల్దార్ కె.అనసూయ, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో 300 మందికిధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ప్రత్యేకాధికారి విజయగౌరి, తహశీల్దార్ కారం సుబ్బారావు, సర్పంచ్‌లు రామారావు, ప్రసాద్, సుబ్బలక్ష్మి, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో 495 మందికిధ్రువీకరణ పత్రాలను అందజేశారు ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో బి.శ్రీనువాసులు, సర్పంచులు కామరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమంలో 450 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యకమంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి, సర్పంచ్‌లు సూరిబాబు మురళీకృష్ణ, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు , డీటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: గుర్తేడులో జరిగిన కార్యక్రమంలో 170 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.